ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 12-09-2025 సమయం 18.10 P.M

ముఖ్యాంశాలు

1. తన కార్యకలాపాల్లో మరింత వైవిధ్యం తీసుకువచ్చే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ కంపెనీ త్వరలో ఖనిజాల వేలంలో పాల్గొంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు

2. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

3. గిరిజన సంక్షేమం సాంఘిక సంక్షేమ శాఖలో పలు బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం 24 కోట్ల రూపాయలు విడుదల చేసిందని రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు

4. దేశ స్థూల జాతీయోత్పత్తిని పెంచేందుకు వ్యాపార పారిశ్రామిక రంగాల్లో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

**SINGARENI AUCTIONS:**

కార్మికుల ప్రయోజనాలు సింగరేణి సంస్థ ఉనికిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా ఖనిజాల వేలం పాటలో పాల్గొంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈరోజు సచివాలయంలో సింగరేణి సీఎండి బలరాం నాయక్ తో కలిసి మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా బొగ్గు బ్లాక్ ల వేలంలో సంస్థ పాల్గొనక పోవడం వల్ల నష్టపోయిందని చెప్పారు. ఇటీవల కర్ణాటకలోని రాయచూర్ లోని దేవదుర్గ్ ప్రాంతాల్లో రాగి, బంగారం గనుల వేలంలో సంస్థ పాల్గొని లైసెన్స్ దక్కించుకుందని మంత్రి వివరించారు. దీనివల్ల సంస్థకు 37.5 శాతం రాయల్టీ లభిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా క్రిటికల్

మినరల్స్ వేలంలో కూడా భవిష్యత్తులో పాల్గొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ మేరకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి సమర్పించడానికి , కొత్త మినరల్ యూనిట్లను అన్వేషించడానికి కన్సల్టెంట్ కమిటీని నియమించినట్లు పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పెద్ద సంఖ్యలో బొగ్గు బ్లాకులను సంస్థ కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు కూడా పాల్గొన్నారు.
MSM

**PUSHKARALU:**
గోదావరి పుష్కరాల సన్నద్ధత , ముందస్తు ప్రణాళికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , ఉన్నతాధికారులు హాజరయ్యారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని , గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని , బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి జాబితాను సిద్ధం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు , రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రస్తుతం ఉన్న ఘాట్స్ ను విస్తరించడంతో పాటు రోడ్లు , ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల సమయంలో దాదాపు 2 లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని , పర్యాటక

శాఖ,  నీటిపారుదల శాఖ ,  దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**PN**

**RAINS CM:**

హైదరాబాద్ నగరంలోనూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు , సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆదేశించారు. శిథిలమవుతున్న పాత ఇళ్లల్లో నివసించే వారిని గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.      హైడ్రా, జిహెచ్ఎంసి , రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం , అగ్నిమాపక దళం , ట్రాఫిక్ పోలీస్ విభాగాల సిబ్బంది ప్రజల భద్రత కోసం సమన్వయంతో పనిచేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించాలని చెప్పారు.

PN

**VP OATH:**

భారత 15వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు . న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఈ ఉదయం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , మాజీ రాష్ట్రపతి రామ్  నాథ్ కోవింద్,  ఉప  రాష్ట్రపతిగా రాజీనామా చేసిన జగదీప్ ధన్కడ్   ,  పలువురు కేంద్ర మంత్రులు , ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

NSD

**ADLURI:**

గిరిజన సంక్షేమం సాంఘిక సంక్షేమ శాఖలో బకాయిల చెల్లింపుకు సిబ్బందికి వేతనాల చెల్లింపుకు ప్రభుత్వం  24 కోట్ల రూపాయలు విడుదల చేసిందని రాష్ట్ర ఎస్సీ  , ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు     . విద్యార్థుల కోసం అనేక కొత్త

పథకాలను ప్రారంభించామని ఆయన ఈరోజు హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు . గిరిజన సంక్షేమ శాఖలో బకాయి ఉన్న 11 కోట్ల రూపాయలను విడుదల చేశారని , గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తప్పులను దీని ద్వారా సరిదిద్దామని ఆయన చెప్పారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థుల ఫిర్యాదులకు సత్వరంగా స్పందించి సీనియర్ ఐఏఎస్ అధికారి సవ్యసాచి ఘోష్ ను సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేక కార్యదర్శిగా నియమించారని మంత్రి చెప్పారు. ప్రభుత్వం జులై , ఆగస్టు మాసాలకు గాను తెలంగాణ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలకు వేతనాలు ఇతర బకాయిల కోసం నిధులు విడుదల చేసిందని ఆయన వివరించారు.
PN

**BHATTI:**
నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం కమర్షియల్ టాక్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదాయం కోల్పోతున్న ప్రాంతాలను గుర్తించాలని , క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రగతి పై సమీక్ష నిర్వహిస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. GST రేట్ రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రం కోల్పోతున్న ఆదాయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.
PN

**SRIDHARBABU:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవనాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు ప్రారంభోత్సవం చేశారు. అలాగే మండలంలో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారులు ,72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు , 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో

నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ .... రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యా బోధనకు డీఎస్సీ నిర్వహించి టీచర్ల నియామకం చేపట్టామని , 10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు.

PTC, BHPL

**VIVEK:**

వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో మహిళలను సాధికారులు చేయవలసిన అవసరం ఉందని, దేశ స్థూల జాతీయోత్పత్తిని పెంచేందుకు వారి భాగస్వామ్య అత్యంత కీలకమని కార్మిక , గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు . ఈరోజు హైదరాబాదులోని హైటెక్ సిటీలో టెక్ మహేంద్ర ఆధ్వర్యంలో భారత పరిశ్రమల సమాఖ్య భారతీయ మహిళల అభ్యున్నతి మార్పు కోసం గళమెత్తాలి అనే శీర్షికన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ... మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో సిఐఐ చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి కూడా ఆయన వివరించారు. వ్యాపార రంగంలో మహిళలు ముందుకు రావాలని , వారి ధైర్యం, మల్టీ టాస్కింగ్, సామర్థ్యాల వల్ల స్వతహాగా నాయకులుగా ఆవిర్భవిస్తారని మంత్రి చెప్పారు.

PN

**JANGAON:**

జనగామ జిల్లాలో నిన్న రాత్రి భారీ వర్షం కురిసింది. సాయంత్రం ఆరున్నర గంటల నుంచి రాత్రి పది గంటల పాటు భారీ వర్షం కారణంగా సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ , చమన్ ఏరియా లోని లోతట్టు ప్రాంతం పూర్తిగా జలమయమైంది. బస్టాండ్ చౌరస్తాలో నీరు నిలిచి వాహనాల రాకపోకలకు

చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. జనగామ మండలం గానుగపహాడ్ వాగు తెగిపోవడంతో వాహనాలు దారి మళ్ళించారు. జనగామ జిల్లా వ్యాప్తంగా 6 46.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

PTC, JGN

**SIRCILLA:**

ప్రకృతి వ్యవసాయంతో రైతులు పంటలు పండించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ డివిజన్ వ్యవసాయ శాఖ సంచాలకుడు రామారావు సూచించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో వ్యవసాయాధికారులు ప్రకృతి వ్యవసాయ విధానంపై రైతులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

PTC, SR

**OSMAN SAGAR:**

ఎగువన ఉన్న ప్రాంతాల నుంచి వరద నీరు రావడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యానికి చేరుకుంది. అధికారులు ఆరు గేట్లను ఎత్తివేసి 2,562 క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి విడిచిపెడుతున్నారు. రిజర్వాయర్ లోకి 2,000 క్యూసెక్కుల మేరకు నీరు వచ్చి చేరుతుంది. మరింత ఎక్కువ నీరు విడిచిపెట్టడంతో మూసీ నదిలో నీటిమట్టం పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య కల్వర్టు పైకి నీరు ప్రవహించడంతో ముందు జాగ్రత్త చ ర్యగా ఆ మార్గాన్ని మూసివే శారు. మూసి నది వెంబడి లోతట్టు ప్రాంతాల వారిని కూడా అప్రమత్తం చేశారు.

PN

**PROTEST:**

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు చెల్లింపు బకాయిలు విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 15వ తేదీ నుంచి నిరవధికంగా కళాశాలలు మూసివేస్తున్నట్లు రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ మొదలైన కళాశాలలు ప్రకటించాయి . తెలంగాణ ఉన్నత విద్యా

సంఘాల సమాఖ్య , తెలంగాణ ఉన్నత విద్యా చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డికి ఈరోజు హైదరాబాదులో ఈ మేరకు ఒక నోటీసు సమర్పించింది.

PN

**POSTPONED**

వెనుకబడిన తరగతులకు 42% రిజర్వేషన్ ఆమోదం పొందినందుకు ఈనెల 15వ తేదీన తలపెట్టిన బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ వాయిదా వేసింది . వర్షం కారణంగా కామారెడ్డిలో జరగవలసిన ఈ సమావేశాన్ని వాయిదా వేశారు.

PN

**ASIA CUP:**

2025 ఏషియా కప్ క్రికెట్లో ఈరోజు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే గ్రూప్ ఏ మ్యాచ్లో మొదటిసారిగా ఆడుతున్న ఒమాన్ , పాకిస్తాన్ తో తలపడుతుంది . ఆదివారం నాడు భారత్ , పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది . ఒమన్ ఏషియా కప్ క్రికెట్ టోర్నమెంట్లో మొదటిసారిగా ఆడుతుంది.

NSD

**SIRCILLA:**

క్షయవ్యాధి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం , ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని , రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత పేర్కొన్నారు.

PTC, SR

**VP-OATH:** President Droupadi Murmu today administered the oath of Office of Vice President of India to C P Radhakrishnan at a Swearing-in-Ceremony held at Rashtrapati Bhavan today. Prime Minister Narendra Modi, former President Ram Nath Kovind, former Vice President Jagdeep Dhankhar and Union ministers including Amit Shah, Rajnath Singh, J P Nadda, Piyush Goyal, and Nitin Gadkari were present on the occasion. Radhakrishnan emerged victorious in the Vice Presidential elections held on the 9th of this month. NDA nominee Radhakrishnan bagged 452 votes, defeating the I.N.D.I.A. bloc candidate and former Supreme Court Judge B Sudershan Reddy by a margin of 152 votes. NSD 9

**ASIA CUP :** In Asia Cup 2025, debutant Oman will face Pakistan in a crucial Group A match at the Dubai International Stadium today. With eyes firmly set on their blockbuster showdown against arch-rivals India on Sunday, Pakistan looks to start the tournament on a high note, while Oman aims to make their maiden Asia Cup appearance memorable. For Oman, the Asia Cup is an opportunity to show their skills to the world and put their best foot forward against Pakistan in their opening match of the tournament. NSD 7

**CM-RAINS:** Chief Minister Revanth Reddy today directed all department officials and staff to remain on high alert in view of the rains across Hyderabad city and the state. The Chief Minister instructed officials to identify and evacuate people living in old or dilapidated houses and shift them to safer locations. He also asked personnel from Hydra, GHMC, SDRF, fire, traffic, and police departments to coordinate closely to ensure public safety and prevent any untoward incidents. Revanth Reddy further cautioned authorities to monitor water flows at low-lying causeways and culverts on streams. PN 8

**POSTPONED:** The Congress party has postponed its public meeting in Kamareddy that was scheduled for September 15 to celebrate the passage of 42% reservations for Backward Classes (BCs) legislation due to rain forecast. Top leaders including Congress president Mallikarjun Kharge, senior leaders Rahul Gandhi and Priyanka Gandhi, Chief Minister Revanth Reddy and Karnataka Chief Minister Siddaramaiah were expected to attend. Party sources said the meeting will be rescheduled and conducted at a later date. PN 7



**PUSHKARAM:** Chief Minister Revanth Reddy has directed officials to prioritise major temples on the Godavari banks for construction of permanent ghats for the ensuing Godavari Pushkarams. The Chief Minister said Officials should give priority to temple-centric ghats. He wanted the officials to undertake field visits of temples along Godavari river from Basar to Bhadrachalam and select the temples

suited for the purpose. He wanted officials to visit temples like Basar, Kaleshwaram, Dharmapuri, Bhadrachalam and others and prepare a list of the temples that needed improvements. The Chief Minister asked officials in addition to taking up expansion of existing ghats, planning for development works should encompass improvement of roads and other amenities on a permanent basis. PN 10

**OSMANSAGAR:** Osmansagar reservoir has reached full capacity with heavy inflows from upstream areas. Officials have opened six gates, releasing 2,562 cusecs of water into Musi river. The reservoir continues to receive around 2,000 cusecs of inflow. With the increased discharge, water levels in the Musi river have risen. As water overflowed onto the culvert between Narsingi and Manchirevula, authorities closed the route to commuters as a precaution. Residents of low-lying areas along the Musi have been placed on alert due to the heavy flow. PTC/VKB7

**PROTEST:** Private professional colleges, including engineering and pharmacy institutions announced an indefinite closure from September 15 protesting against delay in release of fee reimbursement arrears by State government. The Federation of Associations of Telangana Higher Education (FATHI) submitted a notice to Telangana Council of Higher Education Chairman Prof V Balakista Reddy in Hyderabad today.The Federation demanded release of pending fee reimbursement arrears to a tune of 8,000 crore rupees and sought immediate disbursement of 1,200 crore rupees to already generated tokens for which budgetary allocation had been made. Chairman of FATHI Ramesh demanded government to release amount for which tokens have already been issued by September 18. PN 10

**FACT CHECK:** The Government has dismissed a manipulated letter being circulated on social media, claiming an approval letter of PM Mudra Yojana. The letter falsely promises to grant a loan of 3 Lakh rupees under the PM Mudra Yojana on payment of 36 thousand 500 as legal insurance charges. The Fact Check Unit of the Press Information Bureau termed the claim as fake. NSD 5



**ADLURI:**State SC, ST & Minority Welfare Minister Adluri Laxman Kumar announced that State government has released over 24 crore rupees towards pending dues and staff remuneration in tribal and social welfare departments, while also launching new initiatives for students. Addressing a press conference at the Dr B R Ambedkar Secretariat in Hyderabad today, the Minister said pending dues of 11 crore rupees in Tribal Welfare had been cleared, rectifying the negligence of the previous government. He added Chief Minister Revanth Reddy promptly responded to the grievances of employees and students by appointing senior IAS

officer Savyasachi Ghosh as Special Secretary for Welfare Hostels. The Minister explained the government had released funds for TGWREI Society for July and August 2025 towards salary and other pending payments.PN 12

**VIVEK:** State Labour and Mines Minister Dr Vivek Venkataswamy emphasised the need to empower women in business and entrepreneurship, stating that their participation is essential for boosting country's GDP. He was speaking at "CII Indian Women Uplift – Voice for Change" program held at Tech Mahindra, Hi-Tech City, today.The Minister lauded CII's efforts in promoting women entrepreneurs and highlighted the State government's initiatives through the Indra Mahila Shakti scheme. He urged women to step forward in the business sector, noting that their courage and multitasking abilities make them natural leaders. PN 8

**WEATHER:** Heavy to Very Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, KomuramBheem Asifabad, Bhadradri Kothagudem, Khammam, Suryapet, Mahabubabad districts of State. An orange alert has been issued . Heavy Rainfall very likely to occur at isolated places in Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sircilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Nalgonda, Warangal, Hanumakonda, Rangareddy, Sangareddy, Medak, Kamareddy, Nagarkurnool districts. A yellow alert has been issued. PN 7

**GHMC:** The Greater Hyderabad Municipal Corporation (GHMC) has proposed preservation and development of 12 historically significant structures including Purana Pul Darwaza, Shamshir Kotha in Golconda, Sir Ronald Ross Building (Fever Hospital) in Secunderabad, and the Old Gun Foundry. As part of the project, efforts will focus on preservation, site development, and in certain cases, adaptive reuse. DESK 6



**SCCL:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka announced that Singareni Collieries Company Limited (SCCL) as part of its diversification of portfolio management will actively participate in upcoming mineral auctions, keeping in view the interests of workers and the future of the organization.Speaking at a press conference at the Secretariat today, along with SCCL CMD Balaram Naik, the Deputy Chief Minister said company had suffered losses in recent years as it did not take part in coal block auctions.**(SB)** He noted that Singareni recently participated in auctions held in Karnataka's Devadurga in Raichur district, securing award for copper and gold mining. This award, he said, would provide the company with a 37.5% royalty share.The Deputy CM further stated that Singareni

is also exploring opportunities to participate in future critical mineral auctions. A consultant committee has been appointed to study feasibility, prepare reports and explore possibilities of setting up new mineral units across the globe. Highlighting the company's forward-looking initiatives, Bhatti Vikramarka said that Singareni is also giving importance to green energy and green hydrogen sectors.MSM 15

**HEADLINES**

1. President Droupadi Murmu administers the oath of Office of Vice President of India to C P Radhakrishnan at a Swearing-in-Ceremony held at Rashtrapati Bhavan today.
2. Chief Minister directs officials to prioritise major temples on Godavari banks for construction of permanent ghats for ensuing Godavari Pushkarams.
3. Singareni Collieries Company Limited (SCCL) as part of its diversification of portfolio management will actively participate in upcoming mineral auctions
4. SC, ST & Minority Minister Adluri Laxman says pending dues of 11 crore rupees in Tribal Welfare department cleared, rectifying the negligence of the previous government.

**ORDER-** VP OATH – PUSHKARAM – SCCL – VIVEK - **BREAK** - POSTPONED - FACT CHECK- CM RAINS – WEATHER – OSMANSAGAR – ASIA CUP- PROTEST – GHMC – OTHER ITEMS IF ANY…